# నెల్లూరు ముచ్చట్లు

విచక్షకుడు

## ఛీఫ్ జస్టిస్

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉమేష్‌చంద్ర బెనర్జీ 18తేది నెల్లూరు వస్తున్నారు. జిల్లా కోర్టు భవనాలు, న్యాయమూర్తుల రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ప్రారంభిస్తారు. హైకోర్టు న్యాయమూర్తులు వాడా రాజగోపాలరెడ్డి, ఎన్ఆర్ నాయక్‌లు ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సభల్లో పాల్గొంటారు.

ఆరు కోర్టులు ఈ నూతన భవనంలో పనిచేస్తాయి. ఇప్పటి వరకు అద్దె కొంప, చాలీ చాలని వసతులతో అవస్థ పడుతుండినారు న్యాయమూర్తులు.


## వెంకయ్య నాయుడు

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు 20 తేది నెల్లూరు వస్తున్నారు. కోఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో అభినందన సభ జరుగుతుంది. ఇందులో ఎమ్పీలు కృష్ణంరాజు, దగ్గుపాటి వెంకటేశ్వరరావులు కూడా పాల్గొంటారు.

## జన్మభూమి రోడ్లు - కలెక్టర్ తనిఖీ

కలెక్టర్ డాక్టర్ సాంబశివరావు నెల్లూరు టౌన్‌లో ఇటీవల జన్మభూమి పథకం క్రింద వేసిన సిమెంట్ రోడ్లను తనిఖీ చేశారు. వీటి నిర్మాణంలో విపరీతమైన అవినీతి జరిగిందని ఆరోపణలు రావడంతో ఈ తనిఖీ జరిపారాయన. అయితే మునిసిపల్ అధికారులు అతి తెలివితో ప్రవర్తించి నాసిరకంగా నిర్మాణం జరిగిన రోడ్లను తప్పించి, బాగుండే రోడ్లను మాత్రం తిప్పి చూపించారు. కలెక్టర్‌ను ఇంత నేర్పుగా బురిడీ కొట్టించిన మునిసిపల్ అధికారులను వేయినోళ్లతో శ్లాఘించాల్సిందే కదా! పాపం కలెక్టర్ - రోడ్లు భలేగున్నాయని సంతోష పడిపోయారు.

## ఆనంవారి ఆడపడుచుకు జాతీయ పురస్కారం



తెలుగు ప్రైడ్ ఆఫ్ నాన్ రెసిడెంట్ ఇండియన్ అవార్డును ఉపరాష్ట్రపతి క్రిషన్ కాంత్ చేతుల మీదుగా అందుకొంటున్న ఆనం ఆడపడుచు కె. సుచరితా రెడ్డి.

ఇంగ్లండ్‌లోని మాంఛెష్టర్‌లో నివశిస్తున్న నెల్లూరు వనిత, ఆనం వారింటి ఆడపడుచు శ్రీమతి కె. సుచరితా రెడ్డిని ఉపరాష్ట్రపతి శ్రీ కె. కృష్ణకాంత్ 'ప్రైడ్ ఆఫ్ ఎన్ఆర్ఐ' అవార్డుతో సత్కరించారు. శ్రీమతి సుచరితారెడ్డి యూరప్ దేశాల తెలుగు అసోసియేషన్‌కు అధ్యక్షురాలు. ఇంగ్లండ్, జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, స్పెయిన్, స్వీడన్ తదితర దేశాలలోని తెలుగు వారినందరినీ కలిపి, చిల్లర మల్లర సంఘాలన్నిటినీ ఒకటి చేసి, తెలుగువారి సంక్షేమం కోసం ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టారామె. ఐరోపా దేశాలలోని ప్రతి తెలుగువాడితో ఆమెకు పరిచయం వుంది. ఆమె సేవలను ఇంగ్లండ్ రాణి సైతం గుర్తించి, గౌరవించింది. క్వీన్స్ ప్యాలస్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు ఆమెకు ఆహ్వానం అందుతుంటుంది. ఇంగ్లండ్ దేశంలోని వారెవరికైనా క్వీన్స్ ప్యాలస్ నుంచి చిన్న కాగితం ముక్క చేతికందినా ఏనుగెక్కినంత సంబరం. రాణి నుంచి ఆహ్వానాలు రావడమంటే ఆ దేశంలో అపురూప గౌరవం క్రింద లెక్క.

శ్రీమతి సుచరితారెడ్డి స్వర్గీయ ఎసి సుబ్బారెడ్డి కుమార్తె; కడప కోటిరెడ్డి కోడలు. ఆ ఇద్దరు రాజకీయ దిగ్గజాల స్ఫూర్తి ఆమెలో ప్రవేశించి నట్లుంది. అందువల్లే ఇంతటి నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకో గలిగారు. ఎప్పుడో దశాబ్దాల క్రితం ఇండియా వదలివెళ్లి పోయినా ఇప్పటికీ నెల్లూరుతో, నెల్లూరులోని ఆనం వెంకటరెడ్డి గారి కుటుంబంతో నిత్య సంబంధాలు నెరపడం ఆమె విశిష్టత. నెల్లూరు కీర్తి పెంచుతున్న సుచరితా రెడ్డికి మా అభినందనలు.

## నిప్పో వార్షికోత్సవం - ఓబులరెడ్డి కానుకలు

నెల్లూరులో నిలకడగా నడుస్తున్న పైరో పరిశ్రమ 'నిప్పో' వార్షికోత్సవం 12తేది ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా జరిగింది. నిప్పో అధినేత శ్రీ పి. ఓబులరెడ్డి తీరిక చూసుకొని వార్షికోత్సవంలో పాల్గొనడమే కాదు - ఫ్యాక్టరీ అభివృద్ధికి కారకులైన కార్మికులందరినీ పేరు పేరునా పలకరించారు. ఇరవయ్యేళ్ల సర్వీసు

తరువాత 7వ పేజీలో


## ఖాళీ స్థలం అమ్మబడును

నెల్లూరు, ఆచారివీధి, డోర్ నం.17/582లో, షుమారు 30 అంకణముల ఖాళీ స్థలము అమ్మబడును.

వివరములకు

ఫోన్ నం. 321509

## కావలెను

నెల్లూరుకు 30 కిలోమీటర్ల దూరంలో నున్న మా సినిమా హాల్‌ను మెయింటైన్ చేసేందుకు యే బాదరబందీలేని, హాల్ దగ్గర కాసుకొని వుండే మనిషి కావలెను. సంప్రదించ వలసిన సమయం ఉదయం 7.30 గం.ల నుండి 9.00 గంటల మధ్య

వివరాలకు: **విశ్వనాథ్**
డోర్ నం. 25/61, మహాలక్ష్మమ్మ గుడి దగ్గర
నవాబుపేట, నెల్లూరు 524 002, ఫోన్: 324784


# నిర్యాణము



*Bh.V.K. Raju*

(21.09.1919) 10.4.1998)

Govt. Ceramic Factory, Gudur (1948 - 1966)
Co-operative Spinning Mills, Nellore (1968 - 69)
Jt. Director of Industries (Retd)
Industrial Advisor to the Govt. of A.P. (Retd)
Ex-Director - RAASI Refractories
Founder - M/s. Godavari Carlons, Narsapur, W.G. Dist.

మా తండ్రి

## *Bh.V.K.* రాజుగారు

10.4.1998 తేదీనాడు స్వర్గస్తులైనారు

**దశాహము**

20.4.98 తేది ఉదయం సికింద్రాబాదులోని మా స్వగృహము నందు జరుపబడును. కాన తెలియపరచడమైనది.

**బి.హెచ్. రామలింగరాజు**
**బి. విశ్వనాథరాజు**
Circle Inspector of Police
Chilkalguda, Secunderabad

Residence Address:
Plot No. 57, "ARUNA" Enclave
(Near: Surya Temple)
Boinpally Road, Trimulgherry
SECUNDERABAD - 500 015

Tel Nos. 7740676
7742233
7745798
7853664

